క్లుప్తంగా

కార్గో సేవలు మరింత చేరువ



తుని ఆర్టీసీ డిపో వద్ద కార్గో సేవలను ప్రారంభిస్తున్న మేనేజర్ కిరణ్ కుమార్

తుని: ఆర్టీసీ కార్గో సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు నిబంధనలను సరళం చేసినట్టు తుని ఆర్టీసీ డిపో మేనేజర్ కిరణ్‌కుమార్ శనివారం తెలిపారు. రాష్ట్రంలోని 84 పట్టణాల్లో బుక్ చేసిన పార్శిళ్లను 10 కిలోమీటర్ల పరిధిలో ఉంటే ఉచితంగా డోర్ డెలివరీ చేస్తారన్నారు. ఈ నెల 20 నుంచి వచ్చే నెల 19 వరకు కార్గో మాసోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

కిర్లంపూడి: అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలని జగ్గంపేట సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ సూచించారు. స్థానిక కొక్కొండ రామశేషగిరి పంతులు ప్రభుత్వోన్నత పాఠశాలలోని విద్యార్థులకు శనివారం సైబర్‌నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా చట్టాలపై సీఐ శ్రీనివాస్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం

జగ్గంపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ చెన్నారావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ చెన్నారావు మాట్లాడుతూ విద్యార్థులకు ధ్యానం వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో అకాడమిక్ కో ఆర్డినేటర్ పి.విశ్వేశ్వర్, వైఎస్ ప్రిన్సిపాల్ సీహెచ్ బాలరాజు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు



తుని సెంట్రల్ బ్యాంకులో వార్షికోత్సవాలు

తుని: సెంట్రల్ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తామని ఆ బ్యాంకు తుని శాఖ మేనేజర్ పి.దేవి అన్నారు. సెంట్రల్ బ్యాంకును ప్రారంభించి 114 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం తుని పట్టణంలోని సెంట్రల్ బ్యాంకులో ఉత్సవాలు నిర్వహించారు. బ్యాంకు ద్వారా ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. భవిష్యత్‌లో ముద్ర రుణాలతో పాటు వ్యాపారులు, నిరోద్యోగులకు రుణాలను మంజూరు చేస్తామన్నారు. బ్యాంకు సిబ్బంది, పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.

దేహదానం



వెంకట సీతారామ లక్ష్మి (ఫైల్)

ప్రత్తిపాడు: గ్రామానికి చెందిన యర్రవరం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎంవీ రామ రాజువర్మ తల్లి వెంకట సీతారామలక్ష్మి (78) శనివారం మృతి చెందారు. ఆమెకు భర్త, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు సంతానం. కుటుంబ సభ్యులు ఆమె కళ్లను బాదం బాలకృష్ణ ఐ బ్యాంకుకు దానం చేశారు. వైద్య విద్యార్థుల అధ్యయనం కోసం ఆమె మృతదేహాన్ని కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాలకు దానంగా ఇచ్చారు. సీతామహాలక్ష్మి కోరిక మేరకే దేహదానం చేసినట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



శిక్షణా తరగతుల్లో ప్రసంగిస్తున్న ఎంపీడీఓ కుమార్ బాబు

ప్రత్తిపాడు: ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ప్రత్తిపాడు ఎంపీడీఓ ఎంవీ ఆర్ కుమార్ బాబు సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం పడాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లైంగిక వేధింపుల నివారణ, బాల్య వివాహాల నిరోధక చట్టం, ఫోక్సో చట్టంపై వలంటీర్లను శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కుమార్‌బాబు మాట్లాడుతూ వలంటీర్లు చట్టాలపై అవగాహన పెంచుకుని, గ్రామాల్లో ప్రజలను చైతన్యపరచాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే అధికారులు, పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో పడాల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు, జేఈ ఎం.సత్యప్రకాష్, ఐసీడీఎస్ సీడీపీఓ ఆర్‌వీఎస్ లక్ష్మి, వెలుగు ఏపీఎం వై.వెంకట్ పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు



రౌతులపూడిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ధర్మవరంలో పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న నాయకులు



జగ్గంపేటలో కేకు తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

పుట్టినరోజు పండగ..ఆనందం నిండుగా..

- ఘనంగా మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు
- గ్రామాల్లో జోరుగా సేవా కార్యక్రమాలు
- వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో వెల్లివిరిసిన ఉత్సాహం

ఏలేశ్వరం: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లో శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. పార్టీ పిలుపు మేరకు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు జోరుగా సేవాకార్యక్రమాలు నిర్వహించారు. ఏలేశ్వరం పాతబస్టాండ్ సమీపంలోని వినాయకుని గుడి వద్ద పార్టీ శ్రేణులు జగన్ బర్త్ డే కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సామంతుల సూర్యకుమార్, బదిరెడ్డి గోవిందు, శిడగం వెంకటేశ్వరరావు, సుంకర రాంబాబు, పైల విజయ్‌కుమార్, కోరాడప్రసాద్, వాగు బలరామ్, సిరిపరపు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

పండ్లు, మజ్జిగ పంపిణీ

మాజీ సీఎం జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలో చిరువ్యాపారులు, జగన్ అభిమానులు పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. స్థానిక యూనియన్ బ్యాంక్ సమీపంలో వృద్ధులు, పేదలకు పండ్లు, మజ్జిగ పంపిణీ చేసి జగన్‌పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో దనేడి సత్యనారాయణ, బానాల రాంబాబు, దనేడి నూకరాజు, ఉల్లింగల వీరబాబు, బాలి నాగేంద్ర, ఇరుపాక వీరబాబు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

కిర్లంపూడి: మండలంలోని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నేత ముద్రగడ పద్మనాభం, వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గం ఇన్‌చార్జి ముద్రగడ గిరిబాబు ఆదేశాల మేరకు ఆ పార్టీ శ్రేణులు స్థానిక ఏనుగువీధి కాపుల రామాలయం వద్ద కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. అనంతరం ముద్రగడ నివాసానికి చేరుకుని గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు.



గోకవరంలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తోట నరసింహం

రౌతులపూడి: మండలంలో పార్టీ నేత వాసిరెడ్డి జమీలు ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. తొలుత రౌతులపూడి మార్కెట్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. స్థానిక సీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. మండలంలోని బంగారయ్యపేట, ఎస్.అగ్రహారం, ములగపూడి గ్రామాల్లో జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గొల్లు చినదివాణం, ఉప సర్పంచ్ వాసిరెడ్డి భాస్కరబాబు, సర్పంచులు సర్నం శ్రీను, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సీహెచ్‌వీవీ సత్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ పోలుపర్తి తాతాజీ, రాయి ప్రసాద్, మిరియాల చిట్టిబాబు, వడ్ల సత్యనారాయణ, కర్రి చిట్టిబాబు, కేదారిశెట్టి నాగేశ్వరరావు, వాసిరెడ్డి శివప్రసాద్, పారేపల్లి శ్రీరామకృష్ణ, చెన్నాడు దేవుడు తదితరులు పాల్గొన్నారు.

అన్నవరం: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు అన్నవరంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ ఉపసర్పంచ్ బొబ్బిలి వెంకన్న బాబు, ఎంపీటీసీ దడాల సతీష్, పార్టీ నాయకుడు కొండపల్లి అప్పారావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం సుమారు 100 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే పార్టీ నాయకుడు సరమర్ల మధుబాబు ఆధ్వర్యంలోనూ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో పంచాయతీ వార్డు సభ్యుడు ఆశిన శ్రీనివాస్, కత్తిపూడి ఎంపీటీసీ చప్పా రాంబాబు, పార్టీ నాయకులు కొమిరిశెట్టి శ్రీను, కొండి సూరిబాబు, తాటిపాక కృష్ణ సింగంపల్లి రాము, బత్తుల రవి తదితరులు పాల్గొన్నారు.



తునిలో కేక్ కట్ చేస్తున్న యనమల కృష్ణుడు

జగన్ పాలనలో పేదలకు మేలు

ప్రత్తిపాడు రూరల్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరిందని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ నేత ముదునూరి మురళీ కృష్ణంరాజు అన్నారు. మండలంలోని ధర్మవరంలో శనివారం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ముదునూరి మురళీ కృష్ణంరాజు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 250 మంది పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ బొల్లు చిట్టిబాబు, ఎంపీటీసీ జువ్వల బాబులు, నానిపల్లి చంటి, కోలా తాతబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, కుప్పిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వానికి పథకాలు అమలు చేసే దమ్ము లేదు

జగ్గంపేట: కూటమి ప్రభుత్వానికి పథకాలను అమలు చేసే దమ్ము లేదని వైఎస్సార్ సీపీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తోట నరసింహం విమర్శించారు. జగ్గంపేటలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి తోట నరసింహం, ఆయన తనయుడు తోట రాంజీ ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ నగర్‌లోని పార్టీ కార్యాలయం నుంచి పార్టీ నేతలు, అభిమానులు, కార్యకర్తలు ర్యాలీగా బస్టాండ్ సెంటర్‌కు చేరుకున్నారు. అక్కడ కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రావుల గణేష్ రాజా, జగ్గంపేట పట్టణ అధ్యక్షుడు కాపారపు ప్రసాద్, సోషల్ మీడియా కన్వీనర్ కాపారపు వెంకటరమణ, పార్టీ నేతలు రామకుర్తి జగాల్, మూర్తి, భూమాడ గణపతి తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో జగ్గంపేటలోని పార్టీ కార్యాలయంలో జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. జగ్గంపేట సెంటర్‌లో కేక్ కట్ చేశారు. పేద ప్రజలకు జగన్ పాలనలో జరిగిన మేలును వివరించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు బండారు రాజా, క్రిస్టియన్ మైనార్టీ నేత జాన్ వెస్లీ, అప్పారావు కాపు, కంచి లక్ష్మణదొర పాల్గొన్నారు. స్థానిక సంత మార్కెట్ వద్ద జెడ్పీటీసీ ఒమ్మి బిందు మాధవి, వైఎస్సార్ సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం ఆధ్వర్యంలో జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ప్రత్తిపాడు: స్థానిక లయన్స్‌క్లబ్ కమ్యూనిటీ హాలు వద్ద గ్రామ సర్పంచ్ గుడాల విజయలక్ష్మి, వెంకటరత్నం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. జాతీయ రహదారిపై శ్రీశారదా వయోవృద్ధ నిలయం వద్ద సోషల్ మీడియా సైనికులు కేక్ కట్ చేసి, వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముద్రగడ గిరిబాబు ఆదేశాల మేరకు సోషల్ మీడియా సైనికులు వృద్ధులు, బాటసారులకు భోజనం ప్యాకెట్లు, పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. సోషల్ మీడియా సైనికులు గొంతిరెడ్డి సతీష్, గాది చిన్న, బర్ల శ్రీనివాస్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ, మాజీ డైరెక్టర్ గోళ్ల జయశేఖర్, మాజీ ఉపసర్పంచ్ చిలకమర్తి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులు, మహిళలకు దుప్పట్లు, చీరల పంపిణీ

గోకవరం: కులమతాలు, పార్టీలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఏకైక నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తోట నరసింహం అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని శనివారం గోకవరంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ సమీపంలో వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ సుంకర శ్రీవల్లి, పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తోట నరసింహం భారీ కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. సుమారు 100 మంది వృద్ధులు, మహిళలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, నాయకులు సుంకర వీరబాబు, ఉభయ గోదావరి జిల్లాల ఎస్సీసెల్ జోనల్ ఇన్‌చార్జి గుల్లా ఏడుకొండలు, నాయకులు దాసరి చినబాబు, సుంకర వెంకటరమణ, నరాలశెట్టి నర్సయ్య, తోలేటి రాంప్రసాద్, వైస్ ఎంపీపీ సుంకర మడికి మైనర్‌బాబు, బిజ్జి రాజు, ఎస్ఎస్ ఆలీషా, ఇజ్జిన కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

జగనన్న ఫౌండేషన్ ఏర్పాటు

తొండంగి: మండలంలోని పెరుమాళ్లపురం పంచాయతీ తలపంటిపేట వైఎస్సార్‌సీపీ యూత్ ఆధ్వర్యంలో శనివారం జగనన్న ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశారు. ఒంటిమామిడిలో వైఎస్సార్ సీపీ నేత యనమల కృష్ణుడు జగనన్న ఫౌండేషన్ ఫ్లెక్సీని ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. పార్టీ నాయకులు యనమల శివరామకృష్ణన్, తలపంటిపేట యువత పాల్గొన్నారు. బెండపూడిలో సర్పంచ్ ఏలేటి దుర్గాదేవి ఆధ్వర్యంలో మహిళలు కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మద్దుకూరి వీరవెంకట సత్యనారాయణ, ఆరుమిల్లి ఏసుబాబుచౌదరి, సర్పంచ్ ఏలేటి ధర్మరాజు, ఎనుగుపిల్లి అబ్బు, శివాజీ, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

గండేపల్లి: మండలంలోని మురారిలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు ఆధ్వర్యంలో జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో పార్టీ నేతలు చలగళ్ల వెంకట్రావు, పోతుల రాజు, గద్దె వీరన్న చౌదరి, బత్తుల మునీశ్వరరావు, సుంకవిల్లి భద్రరావు, కొటారి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

వెల్లువెత్తిన అభిమానం

తుని రూరల్: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు అభిమానులు వెల్లువెత్తారు. ఎస్.అన్నవరంలోని తన నివాసం వద్ద మాజీ మంత్రి దాడిశెట్టి రాజా శనివారం జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దాడిశెట్టి రాజా కేక్ కట్ చేసి, యనమల కృష్ణుడు, సీనియర్ నాయకులకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 27న నిర్వహించే ర్యాలీకి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని రాజా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పోలిశెట్టి సోమరాజు, సకురు నాగేంద్ర నెహ్రూ, లాలం బాబ్జీ, నాగం దొరబాబు, ఆత్మ మాజీ చైర్మన్ చోడ్రాజు రాంబాబురాజు, మూడు మండలాల ప్ర జా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు, పట్టణ కౌన్సిలర్లు, పార్టీ మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

జననేత జగన్ ఆదర్శ నాయకుడు

తుని: ప్రజల కోసం కష్టపడి పని చేసే నాయకుల్లో అగ్రస్థానంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు యనమల కృష్ణుడు అన్నారు. తుని పట్టణంలోని కృష్ణుడు నివాసంలో శనివారం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన చేసిన కేక్‌ను కృష్ణుడు కట్ చేసి సంబరాలు జరిపారు. రాష్ట్రంలో పేదలకు ఐదేళ్ల పాటు సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. తుని, తొండంగి, కోటనందూరు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రత్తిపాడు లయన్స్‌క్లబ్ కమ్యూనిటీ హాలు వద్ద కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



బెండపూడిలో కేక్ కట్ చేస్తున్న గ్రామ సర్పంచ్ దుర్గాదేవి, వైఎస్సార్ సీపీ నాయకులు



అన్నవరంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన నాయకులు



కిర్లంపూడిలో కేక్ కట్ చేస్తున్న పార్టీ శ్రేణులు



మురారిలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ దొరబాబు

రామానుజన్ జయంతి వేడుకలు



ఏలేశ్వరం డిగ్రీ కళాశాలలో 1729 ఆకారంలో ఏర్పడిన విద్యార్థులు



తునిలో ప్రతిభ చూపిన విద్యార్థినులను సత్కరిస్తున్న దృశ్యం

ఏలేశ్వరం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర అధ్యాపకుడు కె.సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు రామానుజన్ గణితంలో చేసిన ప్రయోగాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విద్యార్థులకు రోమన్ నంబర్లు, కూడికలు, కోణములు తదితర గణిత ప్రాజెక్టులను ప్రదర్శించారు. అనంతరం పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తొలుత 1729 నంబర్ విశిష్టతను వివరించారు. 1729 నంబర్ ఆకృతిలో విద్యార్థులు ఏర్పడ్డారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కన్వీనర్ ప్రగడ ప్రయాగ మూర్తి, అధ్యాపకులు రామారావు, మదీనా, శివప్రసాద్, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

గణిత శాస్త్రంపై అవగాహన పెంచుకోవాలి

తుని: విద్యార్థులు గణిత శాస్త్రంపై అవగాహన పెంచుకోవాలని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం నూకరత్నం సూచించారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో శనివారం జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. తొలుత శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణిత ఉపాధ్యాయులు రూపొందించిన గణిత వేదం, 7వ తరగతి విద్యార్థుల గణిత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు గణిత అవధానం నిర్వహించారు. ప్రతిభ చూపిన బాలికలను ఎస్ఎంసీ చైర్మన్ చందక గురుమూర్తి, హెచ్‌ఎం నూకరత్నం సత్కరించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన గణిత ఉపాధ్యాయులు గిరి, అనిత, శ్రీలక్ష్మి, సత్యనారాయణ, రవికుమార్‌లను పలువురు అభినందించారు.

పశువులు తరలిస్తున్న వాహనాల సీజ్ నలుగురి అరెస్టు



వ్యాన్‌లో ఉన్న పశువులు

రౌతులపూడి: పశువులను అక్రమంగా తరలిస్తున్న మూడు ఐసర్ వ్యాన్లను ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు శనివారం పట్టుకున్నారు. చింతపల్లి అటవీ ప్రాంతం నుంచి కబేళాకు తరలించేందుకు విజయవాడ వైపు వెళ్తుండగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో మండలంలోని లచ్చిరెడ్డిపాలెం వద్ద వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. వాటిలో 84 పశువులను పోలీసులు గుర్తించారు. వాటిని తరలిస్తున్న నలుగురిని అరెస్టు చేసినట్టు ఎస్సై తెలిపారు.

ఏఈఓ సంఘ ఉపాధ్యక్షురాలిగా శివకుమారి



కేవీ శివకుమారి

కోటనందూరు: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యవసాయ విస్తరణాధికారుల(ఏఈఓ) సంఘ ఉపాధ్యక్షురాలిగా కోటనందూరు ఏఈఓ కేవీ శివకుమారి ఎన్నికయ్యారు. శనివారం కాకినాడలో ఏఈఓ సంఘ నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. సంఘ కార్యనిర్వాహక కార్యదర్శిగా తుని ఏఈఓ జగ్గఅప్పారావు, ఆడిటర్‌గా రౌతులపూడి ఏఈఓ గోపీనాథ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ అధ్యక్షుడు నాగరాజు తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులను ఏడీఏ సుంకర బుల్లిబాబు, ఏఓలు అభినందించారు.

ఘనంగా దుర్గమ్మ జాతర



ప్రత్యేక అలంకరణలో దుర్గమ్మ అమ్మవారు



జాతర నిర్వాహకులతో మాట్లాడుతున్న డీఎస్పీ, సీఐ

కిర్లంపూడి: మండలంలోని శృంగరాయునిపాలెంలో వేంచేసిన దుర్గమ్మ అమ్మవారి జాతర మహోత్సవం శనివారం రాత్రి కన్నుల పండువగా జరిగింది. స్థానిక, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన డీజే, పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఎటువంటి ఘర్షణలకు తావులేకుండా పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, జగ్గంపేట సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్‌గా రాము

గోకవరం: మండలంలోని రంపయర్రంపాలేనికి చెందిన టీడీపీ నాయకుడు ఉంగరాల రాము సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్‌గా ఎన్నికయ్యారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సూరంపాలెం ఇరిగేషన్ ఈఈ దేవర శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో చైర్మన్‌గా ఉంగరాల రాము, వైస్ చైర్మన్‌గా పిల్లి రాంబాబు, ఇతర కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నిర్వహించిన ప్రమాణ స్వీకారంలో జెడ్పీ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నూతన చైర్మన్ రాము మాట్లాడుతూ సుమారు 10 వేల ఎకరాల ఆయకట్టు ఉన్న సూరంపాలెం రిజర్వాయర్ పరిధిలో రైతులకు సకాలంలో సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గోవిందు, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సుబ్బారెడ్డి సాగర్ నీటి సంఘం అధ్యక్షుడిగా అప్పారావు

ప్రత్తిపాడు: మండలంలో మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టు సుబ్బారెడ్డి సాగర్ నీటి సంఘ అధ్యక్షుడిగా ఉత్తరకంచి గ్రామానికి చెందిన ఇళ్ల అప్పారావు ఏకగ్రీవంగా ఎన్నికయారు. ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సుబ్బారెడ్డిసాగర్ నీటి సంఘం ఎన్నికలు నిర్వహించారు. నీటి సంఘం చైర్మన్‌గా ఇళ్ల అప్పారావు, వైస్ చైర్మన్‌గా బొల్లు సోమన్నదొర నామినేషన్లు దాఖలు చేశారు. ఈ పదవులకు ఒక్కొక్క నామినేషనే దాఖలు కావడంతో వారి ఎన్నిక ఏకగ్రీవమైంది. నీటి సంఘం చైర్మన్ అప్పారావు, వైస్ చైర్మన్ సోమన్నదొరలను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సత్కరించారు.



సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్‌గా ఎన్నిక పత్రాన్ని అందుకుంటున్న రాము

కార్యక్రమంలో నాయకులు యర్రాబత్తుల గోవిందునాయుడు, అమరాది వెంకట్రావు, కొమ్ముల కన్నబాబు పాల్గొన్నారు.